రాయలసీమ వైతాళికుడు

# పప్పూరి రామాచార్యులు

రావినూతల శ్రీరాములు

ఎమెస్కో

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ వైష్ణవ కుటుంబాలు | ........ | 5 |
| 2. | పూవు పుట్టగనే | ........ | 6 |
| 3. | "వదరుబోతు" జననం | ........ | 7 |
| 4. | గాంధీ ప్రథమ దర్శనం | ........ | 10 |
| 5. | మద్య నిషేధ ప్రచారం | ........ | 11 |
| 6. | 'పినాకిని' పత్రిక | ........ | 13 |
| 7. | శ్రీ సాధన | ........ | 14 |
| 8. | త్రిఫల రసాయనం | ........ | 18 |
| 9. | ముద్దాయిగా ముద్రాపకుడు | ........ | 20 |
| 10. | చెరసాల జీవనం | ........ | 20 |
| 11. | ఆంధ్రోద్యమం | ........ | 23 |
| 12. | శ్రీబాగు | ........ | 25 |
| 13. | 1937 ఎన్నికలు : సాధన కృషి | ........ | 27 |
| 14. | వంశానుగత విద్య | ........ | 29 |
| 15. | పట్టణ ప్రథమ పౌరుడు | ........ | 31 |
| 16. | సహకార రంగం | ........ | 33 |
| 17. | గ్రంథాలయసేవలో | ........ | 35 |
| 18. | 1952 ఎన్నికలు | ........ | 37 |
| 19. | మేధావులతో మేధావి | ........ | 40 |
| 20. | శాసన సభ్యులుగా... | ........ | 42 |
| 21. | అవీ – ఇవీ | ........ | 45 |
| 22. | అసలైన పాత్రికేయుడు | ........ | 47 |
| 23. | భారత దర్శనము – యాత్రా విశేషాలు | ........ | 49 |
| 24. | సుందర సంపాదకీయాలు | ........ | 52 |
| 25. | చమత్కార భాషణలు | ........ | 57 |
| 26. | కుటుంబము – వ్యక్తిత్వం | ........ | 61 |

# 1. శ్రీ వైష్ణవ కుటుంబాలు

ఉత్తర భారతదేశంలో అవతార పురుషులు శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, బుద్ధ భగవానుడు జన్మించగా దక్షిణాపథంలో ఆచార్య త్రయము ఆదిశంకరులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు అవతరించారు.

ఆయా కాలములకు తగినట్లు వారు సంఘ దుర్దశను బాపి పురోగతికి రాచబాటలను వేశారు.

11వ శతాబ్దమున విలసిల్లిన రామానుజాచార్యులు విశిష్టాద్వైత మతమును స్థాపించి అది అన్ని దేశములందును, అన్ని కాలములందు వర్ధిల్లునట్లు ఆకాంక్షించారు.

మహారాజులు, సామంతులు అందరు వైష్ణవదీక్ష గైకొనసాగారు. నూతనంగా ఏర్పాటైన దేవాలయాలలో పూజలు నిర్వహించడానికి, మంత్రదీక్షల నివ్వడానికి వైష్ణవస్వాములు అవసరమైనారు.

రాయలసీమ జిల్లాలోని కడప ప్రాంతాన గల 'గండికోట' దక్షిణాది నుండి వలస వచ్చిన శ్రీ వైష్ణవుల తొలి నివాసము. ఆయా శాఖలలో వీరి పాండిత్యాన్ని బట్టి మంత్రమూర్తి వారు, తర్కభూషణం వారు ఇలాంటి ఇంటిపేర్లు ఏర్పడినాయి. ఈ గండికోట వైష్ణవులే కాలక్రమాన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళారు.

మంత్రమూర్తి అని ఇంటి పేరు గల శ్రీవైష్ణవులు కొంతకాలం అనంతపురం జిల్లా "కామసముద్రం"లో వుంటూ వచ్చారు. కొంత కాలానికి 'తుమ్మల' చేరి ఆ పిమ్మట పప్పూరు చేరారు.

వీరిలో రామాచార్యులు కుమారులే రంగాచార్యులు, నరసింహాచార్యులని ఇద్దరు ప్రసిద్ధులు.

పప్పూరు నరసింహాచార్యులు హరికథలు, పురాణాలు చెప్పటంలో మంచి పేరు గడించారు. వీరు పప్పూరు నుండి అనంతపురానికి వచ్చి అంబారపు వీథిలో స్వంత ఇల్లు ఏర్పాటు చేసికొనినారు. పప్పూరు నుండి వచ్చిన వారగుటచే పప్పూరే వీరి ఇంటిపేరుగా చలామణి అయినది.